# బాధితుడికి అండగా
# ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

## రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేసిన...
## ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి




**రాయపర్తి, 18జనవరి, తరంగాలు :** అనారోగ్యంతో ఎంజీఎం లో చికిత్స పొందుతున్న బాధితుడికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి చేయూతనందించారు.రాయపర్తి మండలం జెతురం తండా విద్యానగర్ తండా కి చెందిన జాటోత్ వెంకన్న అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వెంకన్న కు రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహాకారంతో బాధితునికి ఎస్ఆర్ఆర్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్,బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు జాటోత్ అనిల్, నేతవత్ శ్రీధర్, జాటోత్ వీరన్న ఎంజీఎం ఆస్పత్రికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధ్యత కుటుంబ సభ్యులు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.